ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.07.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్‌లోని ఎన్‌డిఎ సభ్యులు నిబంధనలకు కట్టుబడి ఉండాలని , ప్రజాస్వామ్య సూత్రాలను పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు.
2. మట్టి, విత్తనాలు, ఎరువుల పరీక్షల కోసం అత్యధునిక సదుపాయాలతో నిర్మించిన సమీకృత ల్యాబ్ సముదాయాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హైదరాబాద్ లో ఈ ఉదయం ప్రారంభించారు.
3. ఈనెల 6న హైదరాబాద్‌లో ముఖాముఖి సమావేశమై విభజన సమస్యలు పరిష్కరించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖ రాశారు.
4. హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ లో ఈరోజు నుంచి 38వ హైదరాబాద్ సెయిలింగ్ వీక్ పోటీలు జరుగుతాయి

## PARL-NDA MEETING

పార్లమెంట్‌లోని ఎన్‌డిఎ సభ్యులు సభ నిబంధనలకు కట్టుబడి ఉండాలని , ప్రజాస్వామ్య సూత్రాలను పాటించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత న్యూఢిల్లీలో జరిగిన తొలి ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ మోదీ ఈ విషయం తెలిపారు. సమావేశానంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ - ఎన్డీయే ఎంపీలందరికీ సరైన ప్రవర్తనపై ప్రధానమంత్రి మార్గనిర్దేశం చేశారని తెలిపారు. ప్రతి ఎంపీ దేశానికి సేవ చేయడానికే ఎన్నికయ్యారని , వారు ఏ పార్టీకి చెందిన వారైనా , దేశానికి సేవ చేయడం తమ ముందున్న కర్తవ్యం అని ప్రధాన మంత్రి చెప్పారని కిరణ్ రిజిజు తెలియజేశారు. (ఎన్ ఎస్డీ)

**PAR-MOTION OF THANKS**

పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి - ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం సమాధానం ఇస్తారు. రేపు రాజ్యసభలో కూడా ప్రసంగిస్తారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఇదిలా ఉండగా , రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు మళ్లీ చర్చను ప్రారంభించాయి.

(ఎన్ ఎస్డీ)

**వ్యవసాయం-లాబొరేటరీలు:**

హైదరాబాద్ రాజేంద్ర నగర్ లో నిర్మించిన సమీకృత ల్యాబ్ సముదాయాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఈ ఉదయం ప్రారంభించారు. దాదాపు 8 కోట్ల రూపాయిలతో నిర్మించిన ఈ సముదాయంలో మట్టి , విత్తనాలు, ఎరువుల పరీక్షల కోసం అత్యాధునిక సదుపాయాలతో మూడు ల్యాబ్ లను ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖలు , మార్కెటింగ్ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం మంత్రి వ్యవసాయ , ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు , జిల్లా అధికారులతో వివిధ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు.

(MSL)

**సీఎం-హైడ్రా**

హైదరాబాద్ భౌగోళిక పరిధిని పెంచనున్న దృష్ట్యా విపత్తుల నిర్వహణ విభాగం పరిధిని , దాని బాధ్యతలను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు , కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు విపత్తుల విభాగం సేవలు అందించేందుకు అనుగుణంగా వ్యవస్థాపరమైన మార్పులు చేయాలని చెప్పారు. ఇక నుంచి ఈ విభాగానికి హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్- **హైడ్రా** అని పేరు మార్చాలని ప్రాథమికంగా

నిర్ణయించారు. ఈ విభాగానికి డీఐజీ స్థాయి అధికారిని డైరెక్టర్‌గా , ఎస్పీ స్థాయి అధికారులు అడిషనల్ డైరెక్టర్లుగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు.
జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు , సిటీ ట్రాఫిక్ , వివిధ విభాగాల నుంచి ప్రత్యేక బృందాలను ఈ విభాగంలో నియమించాలని సూచించారు. మున్సిపల్ వ్యవహారాలు, హెచ్ఎండీఏ, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు.

(పీఎస్)

రాహుల్-కిషన్:

లోక్ సభలో విపక్ష నేత హోదాను , పార్లమెంటును ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తన విద్వేషపూరిత ప్రసంగాలకు వేదికగా మలచుకున్నారని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి ఆరోపించారు. లోక్ సభలో రాహుల్ గాంధీ చేసిన విద్వేషపూరిత ప్రసంగానికి ఆయన క్షమాపణ చెప్పాలని. ఒక ప్రకటనలో డిమాండు చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలు దురదృష్టకరమని , రాహుల్ వ్యాఖ్యలు హిందూ సమాజ మనోభావాలు దీనితో దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. లోక్‌సభలో విపక్ష నేత హోదా చాలా బాధ్యతాయుతమైనదనీ, పేదల సమస్యల పరిష్కారంలో కీలకమైందని చెప్పారు. రాహుల్ గాంధీ BJP, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పై పెంచుకున్న కోపాన్ని మొత్తం సమాజంపై చూపుతున్నారనీ ఆరోపించారు. ఇది వారి వ్యూహాత్మక విష ప్రచారానికి తాజా ఉదాహరణ అనీ అన్నారు.

---MSL

**ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ : మంత్రి జూపల్లి**

రాష్ట్రంలో ఆగస్టు 15వ తేదీలోగా రైతు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర అబ్కారీ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నిన్న రాత్రి నాగర్ కర్నూల్ పట్టణంలో నిర్వహించిన

నాగర్ కర్నూల్  జిల్లా పరిషత్ సర్వ సభ సభ్యుల వీడ్కోలు సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గడిచిన ఐదు సంవత్సరాలలో జిల్లా పరిషత్తు నిధులు లేకుండానే కొనసాగిందని , పేద ప్రజలకు సేవ చేయాలన్న తపనతో సభ్యులు ఉన్న నిధులు , అధికారాలు లేకుండానే గత ఐదు సంవత్సరాల కాలం ముగిసిపోయిందని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు ఎన్నుకున్న వ్యవస్థలు  కీలకంగా పని చేయాలంటే అందుకు తగ్గట్లుగా అధికారాలు , నిధులు ఉండాలన్నారు. తమ  ప్రజా ప్రభుత్వంలో ఇవి ఉండేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

(PTC నాగర్‌కర్నూల్ జిల్లా)

**కేంద్ర మంత్రి- సిర్పూర్ ఎమ్మెల్యే**

ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కేంద్రంలో ఉన్న పాత ఈఎస్ఐ ఆసుపత్రిని కూల్చి కొత్త భవనాన్ని నిర్మించాలని సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కేంద్ర కార్మిక ఉపాధి శాఖల సహాయ మంత్రి కుమారి శోభ కరంద్లాజే ను కోరారు. ఈ మేరకు నిన్న ఢిల్లీలోని శ్రమశక్తి భవన్ లో మంత్రి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈఎస్ఐ ఆసుపత్రి భవనం కాలం చెల్లిందని దానిని కూల్చివేసి దాని స్థానంలో నూతన ఆసుపత్రి నిర్మించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

**కరీంనగర్ -జిల్లా పరిషత్ సమావేశం**

కరీంనగర్ జిల్లా పరిషత్ లో కార్యాలయం లో జిల్లా జడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన కరీంనగర్ జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ప్రారంభం అయింది. ఈ సమావేశంలో ప్రధానంగా జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా హుజురబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ .... గతంలో జమ్మికుంట లో రికార్డు స్థాయి లో

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరుగగా ప్రస్తుతం అక్కడ వైద్యులు లేకపోవడం వల్ల గర్భిణీలు, రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సమావేశం లో అధికారుల దృష్టికి తీసుకవచ్చారు.

(పిటిసి, కరీంనగర్)

**సిరిసిల్ల-జెడ్పీ చైర్ పర్సన్**

రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు అయినప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘువ రెడ్డి అన్నారు. జిల్లాలోని కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో 50 లక్షల రూపాయల జడ్పీ నిధులతో నిర్మించిన విలేజ్ కమ్యూనిటీ హాల్ , ఇతర అభివ్రుద్ధి పనులను ప్రారంభించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)

చంద్రబాబు-రేవంత్ రెడ్డి లేఖ

విభజన సమస్యలు పరిష్కరించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. రాష్ట్ర విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకుందామని ఈ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అయినా ఇరు రాష్ట్రాల మధ్య కొన్ని సమస్యలు అపరిష్కృతంగా మిగిలాయని తెలిపారు. విభజన హామీల పరిష్కారం ద్వారా.. పరస్పర సహకారం , తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 6న హైదరాబాద్‌లో ముఖాముఖి సమావేశమై చర్చించుకుందామని చంద్ర బాబు నాయుడు ప్రతిపాదించారు. ఈ లేఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఈ నెల 6న సమావేశం అయ్యేందుకు సూత్రప్రాయంగా అంగీరించినట్టు సమాచారం. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

(డెస్క్)

**సెయిలింగ్ ఛాంపియన్ షిప్**

హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ లో ఈ రోజు నుంచి 38 వ హైదరాబాద్ సెయిలింగ్ వీక్ పోటీలు జరుగుతాయి. ఈ సాయంత్రం పోటీలను EME సెయిలింగ్ సంఘం ప్యాట్రన్ లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిడాన ( JS Sidana) లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పోటీలకు ఇప్పటికే వంద మంది పైగా సెయిలింగ్ క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. మహిళలు , పురుషులకోసం వివిధ ILCA విభాగాలతో పాటూ 470 క్లాస్ విభాగంలోనూ ఈ పోటీలు జరుగుతాయి. ఈ పోటీలు యాచింగ్ అసోసియేషన్ ఇండియా ర్యాకింగ్స్ కోసం కూడా కీలకం అవుతాయి.

(MSL)

**భద్రాద్రి కొత్తగూడెం- జాబ్ మా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్ లో నిన్న నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో సుమారుగా 60 ప్రముఖ ప్రైవేట్ కంపనీలలో 603 మంది యువతీ, యువకులు ఉద్యోగాలు పొందారు. మరో 928 మంది తదుపరి ఇంటర్వ్యూ కి ఎంపియ్యారు.. మొత్తంగా 15 వందల 31 నిరుద్యోగులు ఈ జాబ్ మేళా ద్వారా కొలువులు సాధించారు.

(PTC, Bhadradri Kothagudem)

**వరంగల్ -ధరణి**

వరంగల్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లోగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ రోజు అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 792 ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించగా , మిగిలిన 2 వేల 962 దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు.

(వరంగల్ జిల్లా పి టి సి)

**కొత్తగూడెం-ఆపరేషన్ ముస్కాన్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తప్పిపోయిన పిల్లలను గుర్తించడం , వారికి పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఆపరేషన్ ముస్కాన్ పదో దశ నిన్న మొదలైంది. ఈ నెలాఖరు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని , బాల కార్మికుల విముక్తి కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు ప్రత్యేక బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేశామని ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు.

(PTC, Bhadradri Kothagudem)

**భద్రాచలం-బ్రేక్ దర్శనం**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బ్రేక్ దర్శనం ప్రారంభమైంది. నేటి నుంచి ప్రతిరోజు ఉదయం 9 నుంచి 9గంటల 30 నిమిషాల వరకు, తిరిగి రాత్రి 7 గంటలనుంచి 7 గంటల 30 నిమిషాల వరకు భక్తులకు దర్శనం చేసుకునే వీలు కల్పించారు. ఈ సమయంలో స్వామి వారి ఉచిత, ప్రత్యేక దర్శనం , అంతరాలయ అర్చనలు తాత్కాలికంగా నిలిపేయనున్నారు. బ్రేక్ దర్శనం టికెట్ ధరను 200 రూపాయలుగా నిర్ణయించారు. ఆలయ కౌంటర్లు , అధికారిక వెబ్ సైట్‌లో ఈ టికెట్లు అందుబాటులో ఉంచారు.

(డెస్క్)

**వేములవాడ-ఆలయం**

దక్షిణ కాశిగా పేరొందిన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలకు చెందిన కోడెలు , ఆవులను ఉచితంగా పంపిణీ చేయడానికి ఆసక్తి ఉన్న అర్హులైన రైతులు, ఆలయ గోశాలలు , ప్రైవేట్ గోశాలలు , హిందూ మఠాల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. దరఖాస్తుల సమాచారం దేవస్థానం వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కోడెలు , గోవులు కావాల్సిన

వారు వేములవాడ ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

(పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా)

**వైద్యుల దినోత్సవం-వరంగల్**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగలోని ఐఎంఏ హాల్ లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిన్న రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళి ప్రసాద్ రావు , కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

(వరంగల్ జిల్లా పి టి సి)

**నిర్మల్- కేంద్ర జలశక్తి అభియాస్**

నిర్మల్ జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిన్న సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర జలశక్తి అభియాన్ డైరెక్టర్ , నోడల్ అధికారి అనిత , జలశక్తి అభియాన్ సాంకేతిక అధికారి సుశాంత్ కుమార్ లతో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు.

(పిటిసి నిర్మల్)

**భద్రాద్రి- సఫాయి కర్మ చారి జాతీయ కమిషన్**

సఫాయి కర్మచారులకు ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సాయం , బ్యాంకు రుణాలు అందించాలని సఫాయి కర్మ చారి జాతీయ కమిషన్ సభ్యుడు డాక్టర్ వావా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులకు సూచించారు. నిన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ, ఐటీడీఏ పిఓ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వావా మాట్లాడుతూ.. నాలాలను శుభ్రపరిచే కార్మికులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

(PTC, Bhadradri Kothagudem)

**భద్రాద్రి -ప్రజావాణి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిన్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు.

(PTC, Bhadradri Kothagudem

**నల్లగొండ-ప్రజావాణి**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి మండల స్థాయి ప్రజావాణి తో పాటు జిల్లా స్థాయిలో కూడా ప్రజావాణి ఉంటుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ వాటిని మాత్రమే జిల్ల స్థాయి ప్రజావాణి లో స్వీకరిస్తామని తెలిపారు. నార్కట్ పల్లి మండలంలో జరిగిన కార్యక్రమంలో ప్రజావాణి ఫిర్యాదుల పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడారు.

(పీటీసీ, నల్లగొండ)

**భట్టి-ఇందిరమ్మ ఇళ్లు**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిన్న రాష్ట్ర సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇతర రాష్ట్రాలో అమలువుతున్న ఇళ్ల పథకాల గురించి ఆయా రాష్ట్రాలకు అధికారులను పంపించి అధ్యయనం చేసి త్వరగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని హౌజింగ్, రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశానికి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నతాధికారులు హాజరయ్యారు.

(పీఎన్)

**కామారెడ్డి-అవార్డు**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ అవార్డుకు ఎంపికైందని వైద్యాధికారి సురేశ్ తెలిపారు. ఈ అవార్డును కేంద్ర వైద్య శాఖ ఆధ్వర్యంలో నడిచే ఎన్ హెచ్ ఆర్ సి ఇస్తుందన్నారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)